**చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేయబడిన గుర్తింపు లేని వివాద పరిష్కార న్యాయస్థానానికి సంబంధించిన అంశాలు**

జూన్ 27, 2025

సింధు జలాల ఒప్పందం 1960 ని ఉల్లంఘిస్తూ, దాని కింద, ఏర్పాటు చేయబడినట్లుగా పేర్కొనబడిన వివాద పరిష్కార న్యాయస్థానం భారతదేశ కేంద్రపాలిత ప్రాంతం అయిన జమ్మూకశ్మీర్‌లోని కిషన్‌గంగా మరియు రాట్లే జల విద్యుత్ కేంద్రాలకు సంబంధించి తన యోగ్యతపై ఒక "అనుబంధ తీర్పు"ను జారీ చేసింది.

2. ఈ పేర్కొనబడిన వివాద పరిష్కార న్యాయస్థానం యొక్క చట్టపరమైన ఉనికిని భారతదేశం ఏనాడు గుర్తించలేదు, మరియు ఈ పేర్కొనబడిన మధ్యవర్తి సంస్థ యొక్క ఏర్పాటు సింధు జలాల ఒప్పందం యొక్క ఉల్లంఘన అని మరియు ఈ కారణంగా దీని నుండి జారీ చేయబడే ఏవైనా ప్రొసీడింగ్లు మరియు ఏదైనా తీర్పు లేదా దాని ద్వారా తీసుకునే నిర్ణయం కూడా చట్టవిరుద్ధం అని మరియు చెల్లవు అని భారతదేశం తన వైఖరిని ఏనాడో స్పష్టం చేసింది.

3. పహల్‌గామ్ ఉగ్రవాద దాడి తరువాత, అంతర్జాతీయ చట్టం ప్రకారం ఒక సార్వభౌమ దేశంగా భారతదేశం తన హక్కులను వినియోగించుకుంది, పాకిస్థాన్ సీమాంతర తీవ్రవాదానికి దాని మద్దతును విశ్వసనీయంగా మరియు తిరుగులేని విధంగా తిరస్కరించే వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఒప్పందం నిలిపివేసి ఉన్నంత కాలం ఒప్పందం కింద ఉన్న ఏవైనా తన బాధ్యతలకు భారతదేశం కట్టుబడి ఉండదు. చట్ట ప్రకారం ఉనికిలో లేని మరియు చట్టవిరుద్ధంగా ఏర్పాటు చెయ్యబడిన ఈ మధ్యవర్తిత్వ సంస్థ సహా ఏ వివాద పరిష్కార న్యాయస్థానానికి ఒక సార్వభౌమ దేశంగా చర్యలు చేపట్టగలిగే భారతదేశం హక్కులు యొక్క చట్టబద్ధతను పరిశీలించే అధికార పరిధి లేదు.

4. అందువల్ల, ఈ సంస్థ గతంలో వెలువరించిన అన్ని తీర్పులను తిరస్కరించిన విధంగానే ఈ పేర్కొనబడిన అనుబంధ తీర్పును భారతదేశం స్పష్టంగా తిరస్కరిస్తుంది.

5. పాకిస్థాన్ ఉత్తరువు మేరకు ఈ తాజా ప్రచారం ఉగ్రవాదం యొక్క ప్రపంచ కేంద్రంగా దాని పాత్ర పట్ల జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి దాని ద్వారా చేయబడిన మరొక దుస్సాహస ప్రయత్నం. దశాబ్దాలుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న కపట చర్యలు మరియు అంతర్జాతీయ వేదికలను మోసగించడం లాగానే ఈ కల్పిత మధ్యవర్తిత్వ వ్యవస్థ ఉంది.

న్యూ ఢిల్లీ

జూన్ 27, 2025